కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శనివారం 06 ఆగష్టు 2022 8 పేజీలు

# వాహనాల బహిరంగ వేలం




(వివరాలు 2లో)

# వరి ధాన్యాన్ని తీసుకోకుండా కేంద్రం ఇబ్బందులకు గురిచేస్తోంది

**- రాష్ట్ర బిసి, పౌర సరఫరా శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**సూర్య బ్యూరో - ఉమ్మడి కరీంనగర్**

తెలంగాణ రైతాంగం పండించిన వరి ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని రాష్ట్ర బి సి, పౌర సరఫరా శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బి సి, పౌర సరఫరా శాఖ మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పై మరోసారి కేంద్ర ప్రభుత్వంతో పోరాటానికి సిద్ధమవుతున్నాం అని అన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతోనే నేను మంత్రిని అయ్యాను.నన్ను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు కృషి చేస్తాను అని అన్నారు. ప్రజలకు సేవ చేసుకునేందుకు వెనకబడిన కులాలకు చెందిన రెండు శాఖల మంత్రిగా అవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర లేదు. రైతు కుటుంబం నుంచి కరీంనగర్ ప్రజలు నాకు హ్యాట్రిక్ విజయాలను కట్టబెట్టారు అని అన్నారు. నన్ను నమ్మి గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం భయంతో భక్తి తో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాను అని అన్నారు.కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ లేవు అనకుండా కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తున్నారు.సమైక్య పాలనలో సాగునీరు లేక ఇబ్బందులు పడ్డ పరిస్థితులు వున్నాయి. పక్కనే గోదారమ్మ ప్రవహిస్తున్న చుక్కానీరు రాక సాగునీటి కోసం గ్రామాలకు గ్రామాలు కొట్లాడుకున్న రోజులు, సాగు చేసేందుకు వర్షం చుక్క కోసం రైతన్నలు ఆర్థిక ఆకాశం వైపు చూసినా రోజులు, సాగు పెట్టుబడి కోసం షావుకారి దగ్గర మిత్తికి తెచ్చిన (మిగతా 2లో)






# అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

**- సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



(వివరాలు 2లో)















# వరి ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

రోజులు, సకాలంలో వర్షాలు కురవక పంటలు పండక. నష్టపోయిన రైతన్న చేసిన అప్పులు తీర్చేందుకు భూములను అమ్ముకున్న దుస్థితి లాంటి సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్నాం అని అన్నారు. సమైక్య పాలనలో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ ప్రాంత అభివృద్ధి కోసం నాటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి దగ్గరికి వెళ్లి నిధులు కావాలని అడిగితే వెకిలిగా నవ్విన రోజులు వున్నాయి. స్వయంపాలనలో వేలాదికోట్ల నిధులు తీసుకొొచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నాం. కాళేశ్వరం జిల్లాలను తీసుకొచ్చి ఉనికిని కోల్పోయిన చెరువులను బతికించాం అని అన్నారు. కాళేశ్వరం జిల్లాలు వచ్చిన తర్వాత గుంట భూమిని విడిచిపెట్టకుండా భూమికి బరువయ్యే పంటను పండిస్తున్నారు. బిజెపి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సాగు తాగు నీరు... కరెంటు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఇప్పటికీ ఉన్నాయి అని అన్నారు. తెలంగాణ ప్రజల ధైర్యంతోనే ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రైతాంగం ధాన్యాన్ని పండిస్తే... ఆ ధాన్యాన్ని కొనుగోలు చేసే బాధ్యత కేంద్రానిది అని అన్నారు. మీ పాలిత రాష్ట్రాల్లో ఏం అభివృద్ధి చేశారని ఇక్కడ అధికారం కావాలని వస్తున్నారు. అధికారం కోసం మతాల మధ్య ఘర్షణలు పెట్టిన ఘనత కాంగ్రెస్... బిజెపి పార్టీలది అని అన్నారు. తెలంగాణలో 60 శాతం మంది ప్రజలు కేసీఆర్ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారు. పచ్చగా... సుస్థిరంగా ఉన్న తెలంగాణపై కాంగ్రెస్ బిజెపిలు విషం చిమ్ముతున్నాయి అని అన్నారు. తనను కుక్కలు చింపిన విస్తరిలా మార్చేందుకు సీమాంధ్ర పాలకులు కుట్రలు పన్నుతున్నారు. ఏపీకి సాగునీరు కావాలని తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును కూడా కూల్చేందుకు వారు వెనుకాడబోరు అని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడే దమ్ము కేవలం కేసీఆర్ కు మాత్రమే ఉంది ఇంకా ఎవరికీ లేదు అని అన్నారు. తెలంగాణ గడ్డ మనది.... మన తెలంగాణను... మన ప్రభుత్వాన్ని... మనం కాపాడుకుందాం. రాజకీయాలు నాకు అవసరం లేదు తెలంగాణలో కుట్ర దారుల కుట్రలు సాగనివ్వం అని అన్నారు. షర్మిల కేఏ పాలు తెలంగాణకు ఎందుకు వస్తున్నారో వారికే తెలియాలి. కాంగ్రెస్ బిజెపిలు ఢిల్లీ పార్టీలు టిఆర్ఎస్ మన ఇంటి పార్టీ. ఢిల్లీ పాలన కావాలా మన ఇంటి పాలన కావాలో తెలంగాణ ప్రజలు తెల్చుకోవాలని అన్నారు.

# అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

01 సూర్య సిరిసిల్ల

దేశభక్తి పెంపొందే విధంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు.

స్వాతంత్ర్య వజ్రోత్సవాల నిర్వహణపై కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్ లో జిల్లా వజ్రోత్సవాల కమిటీ బాధ్యులతో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉత్సవాల నిర్వహణ పై అధికారులకు మార్గదర్శనం చేశారు. వజ్రోత్సవాలను పురసరించుకొని ప్రజల్లో అడుగడుగునా దేశభక్తి భావన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజలందరిలో మేల్కొలిపేలా సమున్నతంగా, అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఇళ్లపై జాతీయజెండాలను ఎగురవేయాలని కోరారు. ప్రతి ఇంటికీ జాతీయ జెండాలను ఉచితంగా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహాన్ని ఘనంగా నిర్వహించనున్నదని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహించే కార్యక్రమాల విజయవంతంలో ప్రతి ఒకరూ భాగస్వాములు అయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ నెల 9 నుంచి 11 వరకు జిల్లా వ్యాప్తంగా జాతీయ పతాకాల పంపిణీని చేపట్టాలని సూచించారు. వేడుకల ప్రారంభోత్సవ సమారోహం ఈ నెల 8న ప్రారంభమవుతుందన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి సత్య ప్రసాద్, ఖీమ్యా నాయక్, ఆర్డీఓ టి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**-వజ్రోత్సవాల షెడ్యూల్ ఇదే...**

ఆగస్టు 8న ప్రారంభ సమారోహం. 9న ఇంటింటికీ జాతీయ పతాకాల పంపిణీ ప్రారంభం. 10న వజ్రోత్సవ వన మహోత్సవంలో భాగంగా గ్రామాల్లో మొక్కలు నాటడం, ఫ్రీడం పారుల ఏర్పాటు. 11న ఫ్రీడం రన్ నిర్వహణ, 12న వివిధ మీడియా సంస్థల ద్వారా వజ్రోత్సవ కార్యక్రమాల ప్రసారాలకు విజ్ఞప్తి, 13న విద్యార్థులు, యువకులు, మహిళలు, వివిధ సామాజిక వర్గాలతో వజ్రోత్సవ ర్యాలీలు, 14న సాయంత్రం సాంస్కృతిక సారథి కళాకారులతో ప్రత్యేక సాంస్కృతిక, జానపద కార్యక్రమాలు, 15న స్వాతంత్ర్య దిన వేడుకలు, ఇంటింటా జెండా ఆవిష్కరణలు, 16న ఏకకాలంలో ఎక్కడికక్కడ ఉండి తెలంగాణ వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన చేయడం, సాయంత్రం కవి సమ్మేళనాలు, 17న రక్తదాన శిబిరాలు, 18న ఫ్రీడం కప్ పేరుతో క్రీడల నిర్వహణ, 19న దవాఖానలు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు, జైళ్లల్లో పండ్లు, స్వీట్ల పంపిణీ, 20న దేశభక్తి, జాతీయ స్ఫూర్తి చాటేలా ముగ్గుల పోటీలు, 21న స్థానిక సంస్థల ప్రత్యేక సమావేశాలు, 22న ముగింపు కార్యక్రమం.

# రణరంగంగా మారిన అంబేద్కర్ చౌరస్తా



సూర్య, హుజురాబాద్

అభివృద్ధిపై బహిరంగ చర్చ కోసం శుక్రవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సభా ప్రాంతం ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ప్రసంగం తర్వాత బిజెపి కార్యకర్తలు సభా ప్రాంగణం వైపు రావడానికి ప్రయత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టిఆర్ఎస్, బిజెపి నాయకుల పోటా పోటీ నినాదాలతో, ఒకరిపై ఒకరు దాడికి ప్రయత్నించడానికి కార్యకర్తలు యత్నిస్తుండడంతో అంబేద్కర్ చౌరస్తా ప్రాంతం రణరంగంగా మారింది. కౌశిక్ రెడ్డి ప్రసంగం తర్వాత టిఆర్ఎస్ కార్యకర్తలు తిరిగి వెళు తుండగా అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న అంబేద్కర్ చౌరస్తా ప్రాంతం బిజెపి నాయకులు జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ ఒక్కసారిగా ముందుకు రావడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బిజెపి నాయకులను సభాస్థలి వరకు రాకుండా ఉండడం కోసం పోలీసులు విఫల ప్రయత్నం చేశారు. అయినా పట్టుదలతో బిజెపి నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ ఉద్యమ ద్రోహి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను దూషించేంత గొప్పవాడా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చకు బిజెపి నాయకులు వస్తామంటే కొందరిని ముందుగానే అరెస్టు చేశారని అన్నారు. దమ్ము లేక కౌశిక్ రెడ్డి పోలీసుల ముందు డ్రామాలాడుతున్నాడని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

**- ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం....**

తెలంగాణ ఉద్యమ ద్రోహి కౌశిక్ రెడ్డి అంటూ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను బిజెపి కార్యకర్తలు దహనం చేశారు. ఈ సందర్భంగా ఈటల





రాజేందర్ కు మద్దతుగా వారు నినాదాలు చేశారు. కౌశిక్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు ఈటల రాజేందర్ సమాధానం అవసరం లేదని మేమే సమాధానం చెప్తామని అన్నారు. మేము వస్తామంటే రానివ్వకుండా చేయడం ఎంత వరకు సమంజసం అని వారు అన్నారు.

**- గట్టి బందోబస్తు ఏర్పాటు...**

గురువారం జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని పోలీసులు శుక్రవారం ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు గాను పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రత్యేక పోలీసు బలగాలను బందోబస్తుగా ఏర్పాటు చేశారు. సమావేశం గొడవలు లేకుండా జరగడంతో ఊపిరి పీల్చుకునే సమయంలో బిజెపి నాయకులు విడతల వారీగా ఆందోళన చేయడం, వారిని అదుపు చేయడానికి పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది.

# వాహనాలకు బహిరంగ వేలం

సూర్య కరీంనగర్

కరీంనగర్ కమీషనరేట్లో డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడి తీసుకువెళ్లని, వివిధ ప్రాంతాల్లో వదిలి వెళ్ళిన వాహనాలకు శుక్రవారం నాడు పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించారు. కరీంనగర్ లోని సిటీ పోలీసు శిక్షణ కేంద్రం (సిటిసి) లో ఈ వేలం జరిగింది. ఈ సందర్భంగా 26 వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి 40 కి పైగా కొనుగోలుదారులు ఈ వేలం లో పాల్గొన్నారు. పైన పేర్కొన్న వాహనాలకు నిర్వహించిన వేలంలో 2 లక్షల 6వేల రూపాయల ఆదాయం సమకూరింది. ఈ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (పరిపాలన) జి చంద్రమోహన్, ట్రాఫిక్ ఏసిపి బి విజయ్ కుమార్ ఇన్స్పెక్టర్లు జి తిరుమల్, నాగార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో శ్రావణ సందడి

సూర్య వేములవాడ



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. ఆలయంలో తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారికి ఉదయం, సాయంత్రం చతుష్షష్టి ఉపచారములతో విశేష పూజలు చేశారు. సాయంత్రం 4 గంటల నుండి శ్రీమహాలక్ష్మీ అమ్మవారికి షోడశోపచారపూజలు నిర్వహించారు. పట్టణంలోని మహాలక్ష్మి ఆలయంలో పెద్ద ఎత్తున మహిళలు సామూహిక వ్రతాల్లో పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యక్రమాలు

**- రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డా. మహ్మద్ అమీర్**

సూర్య బ్యూరో- ఉమ్మడి కరీంనగర్




రెవెన్యూ తదితర శాఖలలో సమాచార హక్కుచట్టం కేసుల పరిష్కారం కొసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డా. మహ్మద్ అమీర్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖలలో ఉన్న సమాచార హక్కు చట్టం కేసుల పరిష్కారంపై తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టంపై సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో కేసుల పరిష్కారం కోసం జిల్లాలలో ప్రత్యేక క్యాంప్ లను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే శుక్రవారం కరీనంగర్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న కేసుల ధరస్తుదారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కారించాలని అన్నారు. గతంలో సమాచార హక్కు చట్టం ఫిర్యాదుల పరిష్కారం హైదరాబాద్ నుండి చేపట్టడంతో ధరకాస్తుదారులు హైదరాబాద్ కు రావడం కోసం తీవ్రంగా ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వారి కోసం జిల్లాలలో విచారణలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్, కలక్టరెట్ ఎఓ లక్ష్మీనారాయణ, ప్రజా సమాచార అధికారులు, ధరఖాస్తు దారులు తదితరులు పాల్గోన్నారు.

# కరీంనగర్ లో బీజేపీ నాయకుల అరెస్ట్

**సూర్య కరీంనగర్ టౌన్**



హుజురాబాద్ లో బిజెపి నాయకులపై దాడి, అక్రమ నిర్బంధ అరెస్టులను పై బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ హుజురాబాద్ లో టిఆర్ఎస్ నాయకులు చర్చల పేరుతో రమ్మని బిజెపి నాయకులను కర్రలతో దాడినీ ఖండిస్తూ మరోవైపు చర్చలకు రాకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసులను అడ్డుపెట్టుకొని. జిల్లా బిజెపి నాయకులను, కార్యకర్తలను అక్రమ అరెస్టులతో నిర్బంధించి చర్చలకు రాకుండా అడ్డుకొని అరెస్టులు చేపించి. చర్చకు సిద్ధమంటూ శిఖండి రాజకీయాలు చేస్తున్నది. ఎవరో ప్రజలకు అర్థమవుతుంది. అభివృద్ధి తోనే ఈటెల రాజేందర్ ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించుకున్న హుజూరాబాద్ ప్రజలు. హుజూరాబాద్‌లో అభివృద్ధి చేసిన కారణంగానే వరుసగా ఏడుసార్లు గెలిపించడం జరిగింది. ప్రజల తీర్పుని అగౌరవపరుస్తు. టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ బానిసలతో ఉద్యమ కారుని పై అసత్యపు ఆరోపణలతో చేస్తున్న రాజకీయాలు, భౌతిక దాడులకు దిగుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తూ. ఈ నీచపు రాజకీయాలను మానుకోవాలి లేదంటే. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి తప్పకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు చెబుతారు. ఇకనైనా ఈ శిఖండి రాజకీయాలు మానుకోవాలని ఈ తాటాకు చప్పులకి బెదిరేది లేదని నిర్బంధాలతో అరెస్టులతో దాడులతో భయపడే కార్యకర్తలము, నాయకులము కాదు. ఇంతకు రెట్టింపు ఉత్సాహంతో బిజెపి రాష్ట్ర రథసారధి బండి బండి సంజయ్ నాయకత్వంలో ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం తెగించి పోరాటం చేస్తాము. ఈ నియంత రాక్షస పాలనను బొంద పెట్టడానికి నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నాము.. మీ కుటిల రాజకీయలు ప్రజలు తప్పకుండా రానున్న ఎలక్షన్ లో గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.. కరీంనగర్ లో అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , కరీంనగర్ రూరల్ మండలం అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ గారు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు సతీష్ బీజేవైఎం మండల మోర్చా అధ్యక్షుడు రమేష్ తదితరులను అరెస్ట్ చేశారు.

## కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శుభాకాంక్షలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన రెడ్డవేణి మధుని తిమ్మాపూర్ మండల తెరాస నాయకులు కలసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెట్టం రమేష్ ,మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు వంతడుపుల సంపత్, కోయడం మురళి, నార్ల అశోక్, పారునంది జలపతి, సముద్రాల మల్లేశ్, దప్పు తిరుపతి, ఎల్కపెల్లీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ ల సమ్మెకు మద్దతు తెలిపిన బిజెపి నాయకులు

**సూర్య, చొప్పదండి**



తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న వీఆర్ఏ లకు బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజే గ్రామ సహాయకులకు పే స్కేల్ వర్తింపు, డిపెండెంట్ లకు ఉద్యోగాలు, ప్రమోషన్లు అమలు చేస్తామని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలోపట్టణ, మండల బీజేపీ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, మావురం సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గొల్ల గట్టయ్య, ఉప సర్పంచ్ బైరగొని కిట్టుగౌడ్, తాదురి శివ కృష్ణా, రాజన్నల తిరుపతి, కాయిత సాయి, గుండేటి శివ శంకర్, దాడి సురేష్,జాగిరి సాయి గణేష్, వి అర్ ఏ ల మండల అధ్యక్షులు రవి, అన్ని గ్రామాల వి అర్ ఏ లు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి...చర్చల పేరుతో నాటకాలడకు..

**- తిమ్మాపూర్ బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

**సూర్య తిమ్మాపూర్**



ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి చర్చల పేరుతో హుజురాబాద్‌లో విద్వేషాలు రెచ్చగొ డుతూ నాటకాలు ఆడుతున్నాడని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అన్నారు. హుజురాబాద్ లో ఎవరు అభివృద్ధి చేశారన్న విషయంపై చర్చకు రావాలని కౌశిక్ రెడ్డి బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కు పిలుపునివ్వగా స్పందించిన హుజురాబాద్ బిజెపి శాఖకు మద్దతుగా వెళు తున్న తిమ్మాపూర్ బిజెపి కార్యకర్తలను శుక్రవారం తెల్లవారుజామున ఎల్ఎండి ఎస్ఐ ప్రమోద్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు ముందస్తుగా అదుపులోకి తీసుకు న్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మదగర్వంతో చర్చలకు పిలుపునిచ్చిన కౌశిక్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కార్యకర్తలను అరెస్ట్ చేయించడం పిరికిపంద చర్యని ఆరోపించారు. హుజురాబాద్ లో జరిగిన అభివృద్ధి పై గ్రామాల్లో తిరిగి తెలుసుకోవాలని హితవు పలికారు. కౌశిక్ రెడ్డికి ఈటెల తో పోటీపడే స్థాయే లేదని విమర్శించారు. ఈటెల పై నిరాదారమైన ఆరోపణలు చేస్తే తరిమికొట్టడానికి హుజురాబాద్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈటెల పై టీఆర్ఎస్ పార్టీ కక్షలో భాగంగానే ఈ కౌశిక్ రెడ్డి నాటకాలని అన్నారు. కౌశిక్ రెడ్డి సవాల్ కి బిజెపి కార్యకర్తలు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని సూచించారు. ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తాళ్లపెల్లి రాజు గౌడ్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ ఐల రాజశేఖర్, పాశం నిరంజన్ రెడ్డి, బండి స్వామీ,దుర్సెట్టి అజయ్ తదితరులు ముందస్తు అరెస్ట్ కాబడ్డారు.

## వీధి రౌడీల్లా టిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



టిఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి క్రిష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని మొత్తం భ్రష్టు పట్టిస్తుందని అన్నారు. గత నాలుగు సంవత్సరాల హామీలు పక్కన పెట్టిన ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు ఎందుకు నెరవేర్చలేదు అంటూ ఆయన ప్రశ్నించారు. ఈటల రాజేందర్ కూడా టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు ఇక్కడ ప్రజలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ని మోసం చేసి దొడ్డిదారిన కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ అయ్యాడని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ఈ నియోజకవర్గానికి కాంగ్రెస్ తప్ప ప్రత్యామ్నాయం వేరే లేదని ఆయన అన్నారు. హుజురాబాద్ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా ఉద్రిక్త పరిస్థితి ఉన్నప్పటికీ కరీంనగర్ సీపీ హుజురాబాద్ లో 144 సెక్షన్ ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్సీ వాహనం ముందు ఏ చట్ట ప్రకారం రెండు పైలెట్ వాహనాలు సైరన్ వేసుకొని వెళ్తున్నాయని అన్నారు. ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నాయకులు సింపతి చూపిస్తే రేవంత్ రెడ్డి పై కామెంట్స్ ఎలా చేస్తారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సారంగపాణి, స్వామి రెడ్డి, మోతే తిరుపతి, తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రచ్చకు రమ్మని అరెస్టు చేయించడం పిరికిపంద చర్య

**సూర్య ఇల్లందకుంట**



హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా కి రచ్చకు రమ్మని పిలుపునిచ్చిన కౌశిక్ రెడ్డి పోలీసులతో బీజేపీ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయించడం అని మండల బిజెపి అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ అంబెడ్కర్ చౌరస్తా కి చర్చకు రమ్మని పిలుపునిచ్చిన ఎమ్మెల్సీకౌశిక్ రెడ్డి పోలీసులతో ఇల్లందకుంట మండలంలోనిబిజెపి కార్యకర్తలను నాయకులను ముందస్తు అరెస్టు చేయించడం పిరికిపంద చర్య అని ఆరోపించారు . బీజేపీ కార్యకర్తలకి భయపడి అరెస్ట్ చేపిస్తావా, కబర్దార్ కౌశిక్ అని హెచ్చరించారు .ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసునని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు బైరెడ్డి రమణారెడ్డి,ఆరెల్లి శ్రీనివాస్, ఉప్పుల రమేష్,కళ్యం సత్యనారాయణ రెడ్డి, %వీణ% షఫీ, గురుకుంట్ల సాంబయ్య, కందాల రాజేందర్, బొమ్మాడి శ్రీధర్ రెడ్డి, రావుల విజయ్ బాబు,%వీణ% రియాజ్, బండి రాజు, కొక్కుల దేవేందర్,మట్ట పవన్ రెడ్డి, మక్కపెల్లి కుమార్, తుపాకుల సతీశ్, రాజు, పరికిపండ్ల అరవింద్, బినవేని అనిల్,తోడేటి శ్రీనివాస్,జైపాల్ రెడ్డి,కిషన్ రెడ్డి, మండల మల్లయ్య, బక్కతట్ల రాజయ్య, నాతడి రత్నాకర్, కోమాల్ రెడ్డి, సతీష్ రెడ్డి, సంజీవరెడ్డి, తిరుపతి, మహేందర్ రెడ్డి,శ్రీధర్, దేవునూరి కిరణ్,బండి భాస్కర్, బండి సంభారాజు ,కంచం అశోక్, బచ్చలి రాజ మహేందర్, కంచం సుధాకర్, బండి వెంకటేష్, సమ్మయ్య, చంద్రమౌళి, గుడికందుల రమేష్, అశోక్, తిప్పారవేని రాజు తదితరులు ఉన్నారు.

## ఆర్డీవో కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా

**౦ మోదీ, కేసీఆర్ దిష్టిబొమ్మల దగ్ధం**

**సూర్య, హుజురాబాద్**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఆదుకోవడంలో విఫలమైనందుకు నిరసనగా శుక్రవారం హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం వరంగల్ హైవేపై ప్రధానిమోదీ, సీఎం కేసిఆర్ దిష్టిబొమ్మలు దగ్నం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర ధరలు, రికార్డ్ స్థాయిలో పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, ఆర్థిక మాంద్యం, నిరుద్యోగం, అగ్నిపత్ అంశం, నిత్యావసర ధరలపై జీఎస్టీ పెంపు చేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. అలాగే రాష్ట్రంలో భారీ వరదల కారణంగా తీవ్రంగా నష్టం జరిగింది. 20 లక్షల ఎకరాలలో వివిధ రకాల పంటలు పాడయ్యాయని అన్నారు. దాదాపు 2 వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని, అయినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఎలాంటి చలనం లేదని, వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని, వరదలలో మృత్యువాత పడ్డ వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరు కిరణ్, వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎండీ. సాహెబ్ హుస్సేన్, ఇల్లంతకుంట మండలం సీనియర్ నాయకులు ఇంగిలి రామారావు, కమలాపూర్ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, మహిళా కాంగ్రెస్ నాయకులు పుష్పలత, సుశీల, సునీత, లావణ్య, కరిమ, మల్లిక, కాంగ్రెస్ నాయకులు చింతల శ్యాం సుందర్ రెడ్డి, నారాయణరెడ్డి, ఎర్ర రమేష్, బిక్షపతి గౌడ్, కుర శ్రీనివాస్, వంగ రామకృష్ణ, జైపాల్ రెడ్డి, మధుకర్ రెడ్డి, జక్కుల రమేష్, సిరాజ్, దయాకర్, కొండ రమేష్, రాకేష్, మనీష్, రవీందర్, కుమార్, ఇంద్రసేనా రెడ్డి, కిరణ్ రెడ్డి, పెద్ద శివ, సంపత్, సాయి, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

**సూర్య జమ్మికుంట**



పవిత్రమైన శ్రావణమాసంలో అత్యంత శ్రేష్ట దాయకమైన శ్రావణ శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణంలోని పలు ఆలయాలు సందడిగా మారాయి వరలక్ష్మి వ్రతం జరుపుకోవడంతోపాటు ఆలయాలలో అమ్మవారికి వివిధ రకాలుగా మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు జమ్మికుంట పట్టణంలోని కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ శివాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం శ్రీ సంతోషిమాత ఆలయాలలో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లకు పసుపు కుంకుమ నూతన వస్త్రాలు గాజులు బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆలయాలన్నీ మహిళలతో సందడిగా మారాయి.

## వీణవంకలో బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

**- ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**సూర్య, వీణవంక**



శుక్రవారం హుజురాబాద్‌లో చర్చ కు వెళ్లే క్రమంలో బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీసులు పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ చర్చకు వెళ్లనీయకుండా పిరికి చర్యలు చేసి అక్రమంగా అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆరోపించారు. చర్చలకు అని పిలిచి చర్చలకు రాకుండానే బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో పెట్టడంకు నిరసనగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాయకులు సమ్మిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్, పెద్ది మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, సర్పంచులు బాబురావు, సురేందర్ రెడ్డి, యువమోర్చ అధ్యక్షులు గోపీనాథ్, ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, మోటం వెంకటేష్, రాజు, తిరుమలేష్, కొండాల్ రెడ్డి, కుమారస్వామి, గోపి, అఖిల్, అనిల్, ఇంద్రారెడ్డి, అనిల్, రాయమల్లు, వెంకటస్వామి, కుమార్, అజయ్, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత సర్పంచ్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సూర్య గంగాధర.**

దళిత సర్పంచ్ పై దాడి చేసిన అగ్రవర్ణ కుల పెద్దలపై కటిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు తాళ్ళ సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ సర్పంచ్ మీసాల అంజయ్య పై అగ్రవర్ణ కుల పెద్దలు ఏకపక్ష దోరణిలో విచక్షణ%శీ%గా దాడి చేయడాన్ని త్రీవంగా కండిస్తున్నామని అన్నారు దాడి చేసిన అగ్రవర్ణ కుల పెద్దలపై కటిన చర్యలు తీసుకోని బాధిత సర్పంచ్ కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి జువ్వాజి మహేందర్. హరిష్. తాళ్ళ శేఖర్. బండ ప్రసాద్. ఎల్దాసరి రవీందర్. పల్నాటి చెంద్రయ్య. కంకణాల రాజనర్సయ్య. కడారి అనిల్. వేణు. బండ అనిల్. కిషన్. మనోజ్. తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన

**సూర్య పెద్దపల్లి కమాన్**

ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి బస్టాండ్ ప్రాంతంలోని అంబేడ్కర్ విగ్రహం ముందు పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించి,నిత్యావసర సరుకులపై జీఎస్టీ ను తొలగించాలని, వరద భాదితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల కొమురయ్య పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో విజయరమణారావు మట్లాడుతూ కేంద్రములో బిజెపి మోడి ప్రభుత్వం ఏర్పాటై ఎనిమిదన్నర సంవత్సరాలలో జీఎస్టీ ను తీసుకొచ్చి సామాన్యుడికి నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులో లేకుండా చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని తెలియచేశారు. 2014 యూపీఏ కాంగ్రెస్



ప్రభుత్వంలో షుమారు 420 రూపాయలలో ఉన్న గ్యాస్ కు 220 రూపాయల సబ్సిడి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది.బిజెపి మోడి ప్రభుత్వం వచ్చాక గ్యాస్ ధరలను పెంచుతూ,సబ్సిడి ని ఎత్తేసి 1100 రూపాయల పై చిలుకు గ్యాస్ ను విక్రయిస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారని తెలియచేశారు. మోడి బిజెపి ప్రభుత్వంలో పెట్రోల్ డిజిల్ ధరలను అడ్డు అదుపు లేకుండ పెంచుతూ ఎనిమిదన్నర సంవత్సరాలలో 27 లక్షల కొట్ల రూపాయలు పెట్రోల్ డిజిల్ గ్యాస్ అధిక ధరలపై ఆదాయాన్ని సమకూర్చామని చెపుతున్నారంటే ఈ బిజెపి మోడి ప్రభుత్వం ప్రజాప్రభుత్వమా లేదా కార్పోరేట్ సంపన్నుల ప్రభుత్వమా అని ప్రజలందరూ ఆలోచించాలని అన్నారు.బిజెపి మోడి ప్రభుత్వంలో అధిక ధరలు, జీఎస్టీ పన్నుల రూపంలో ప్రజలపై భారం వేయడం తప్ప ప్రజల గురుంచి చేసింది ఏమి లేదని,జీడీపీ వృద్ధి రేటు మీద కానీ రూపాయి పతనం గురుంచి కానీ అడిగితే మత విద్వేషాలు రెచ్చగొట్టడం,ఎమ్మెల్లేలను కొనుగోలు చేసి ప్రభుత్వ దర్యాప్తు సంస్థలతో బెదిరింపులకు గురిచేసి ప్రభుత్వాలను కూలగొట్టడం తప్ప బిజెపి ప్రభుత్వంలో సామాన్య మానవుడికి ఒరిగిందేమి లేదని విజయ రమణారావు తెలియచేశారు.ఈ బిజెపి మోడి ప్రభుత్వానికి ప్రజల నుండి తిరుగుబాటు లేకపోతె ఈరోజున పెన్సిల్,పాలు,మరణించిన వ్యక్తులపైనా శ్మశాన వాటికలో వేసిన జీఎస్టీ లు కాదు పెట్రోలు డిజిల్ ధరలు వందలు రూపాయలపైనా,గ్యాస్ వేల రూపాయలలో కొనుగొలు చేసే పరిస్థితి వస్తుందని తెలియచేశారు. పెద్దపల్లి జిల్లా,మండల,గ్రామ కాంగ్రెస్ పార్టి శ్రేణులు పాల్గొన్నారు.




## మోకాళ్లపై నిలబడి వీఆర్ఏల నిరసన

**సూర్య ఓదెల**



ఓదెల మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు కొనసాగుతున్న వీఆర్ఏల సంఘ జేఏసీ తలపెట్టిన నిరవధిక సమ్మె లో భాగంగా శుక్రవారం నాడు వీఆర్ఏలు మోకాళ్లపై నిల్చొని తమ నిరసనను వ్యక్తం చేశారు. 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని వారన్నారు. ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కాలయాపన చేస్తుందని వీఆర్ఏలు పేర్కొన్నారు. మాకు గౌరవ వేతనంతో పనిలేదని పే స్కేలు అమలు చేయాలని సీఎం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల ప్రతినిధులు రాజు, పోతుల స్వామి, ఉప్పు సురేందర్, భాస్కర్, సారయ్య, సురేష్, తులసి, అనిత పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణం లోని స్వప్న కాలనీకి చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు కుర్మ వీరయ్య ఇటీవల మృతి చెందగా శుక్రవారం అయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరామర్శించి వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరయ్య కుమారులు కుర్మ చంద్రమౌళి, శ్రీనివాస్, రమేష్ బాబులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రాల మల్లేశం, తుమ్మ శంకరయ్య, చిలుక సతీష్, సామల రాజేంద్రప్రసాద్, వెంగల కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు నీచ రాజకీయాలు మానుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు నీచ రాజకీయాలు మానుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రైతుబంధు కన్వీనర్ మేదరబోయిన కుమార్ యాదవ్ లు హెచ్చరించారు. శుక్రవారం సెంటినరీ కాలనీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రిగా, విప్ గా, ఎమ్మెల్యేగా చేస్తున్న శ్రీధర్ బాబు తన అనుచరులతో సోషల్ మీడియాలో తన ప్రత్యర్థిపై అసభ్యంగా పోస్టులు పెట్టిస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పోలీసులు సోషల్ మీడియాలో వచ్చే అసభ్యక రమైన పోస్టులకు కిందిస్థాయి కార్యకర్తలకు కౌన్సిలింగ్ ఇవ్వడం కాకుండా ఎమ్మెల్యే శ్రీధర్ బాబును కౌన్సిలింగ్ పిలవాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు శ్రీధర్ బాబును పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి ఈ సోషల్ వార్ కు చరమగీతం పాడాలని, శ్రీధర్ బాబు నీచ రాజకీయాలకు పాల్పడకుండా హుందాగా ఉండాలని హితువు పలికారు.ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ధర్మల రాజ సంపత్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు దామెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



లైన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా హనుమంతుని పేట లోని అంగన్వాడి సెంటర్లో ఐదుగురు తల్లులకు పౌష్టిక ఆహారం వివిధ రకాలైన ఫ్రూట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వేల్పూరి సంపత్ రావు, ట్రెజరర్ బండ లింగారావు, జెడ్ సి కంకటి శ్రీనివాస్, సయ్యద్ అతీఫ్, సతీష్, ప్రభాకర్ రావు, అంగన్వాడి టీచర్స్ రేణుక, పద్మ ఆయాలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు మోసం చేసిన వారిలో టీఆర్ఎస్ నేతలు

**-వైఎస్సార్టీపి రాష్ట్ర అధికార ప్రతినిధి నగేష్**

**సూర్య పెద్దపల్లి కమాన్**



రామగుండం ఆర్ఎఫ్సీఎల్ కంపెనీ లో పర్మనెంట్ ఉద్యోగాలు పెట్టిస్తామని చెప్పి, నిరుద్యోగ, నిరుపేద కార్మికులను మోసం చేసిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వైఎస్సార్టీపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు మొలుగూరి సుదర్శన్ తో కలిసి శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉద్యోగాల పేరుతో రూ.50కోట్ల మేర పేద ప్రజల నుండి దోచుకున్నారని ఆరోపించారు. మోసం బయటకు వచ్చి 15రోజులు గడుస్తున్నా, దోషులపై ఇంతవరకు క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టలేదో పోలీసులు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడ్డ వారిలో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ఉన్నారనే కారణంతో పోలీసులు కేసులు పెట్టడానికి ముందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపోయిన కార్మికుల పక్షాన నిలబడితే అరెస్టులు చేయడాన్ని ఖండించారు. రెండు రోజుల్లో డబ్బులు తిరిగి కార్మికులకు చెల్లించాలని, లేనిపక్షంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, టీఆర్ఎస్ పార్టీని మట్టి కరిపిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మొలుగూరి సుదర్శన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓయల్ రెడ్డి, నాయకులు చంద్రారెడ్డి, పెగడపల్లి రమేష్, పవన్ సాయి, చిప్పకుర్తి శంకర్, సుమన్ రెడ్డి, రాజేందర్, శ్యాంసన్ పాల్గొన్నారు.

## రైతు కూలీలతో పొలం బాట

**సూర్య సుల్తానాబాద్**



రైతు కూలీల కష్టాలను తెలుసుకునేందుకు పొలం బాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. పెంట రాజేష్ అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని సుగ్గాంపల్లిలో మహిళ రైతు కూలీలతో కలిసి పెంట రాజేష్ పొలంలో నారు వేసి, నాటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండిస్తున్న పంటలలో కూలీలుగా పనిచేస్తూ మహిళలే ముఖ్యపాత్ర పోషిస్తున్నారని, వాననక ఎండనక పొలాల్లో నాటు వేస్తూ మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం మహిళా కూలీలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అరిసెల సదయ్య, స్వామి, చల్ల కుమార్ లతో పాటు మహిళా కూలీలు పాల్గొన్నారు.

## రత్నాపూర్‌లో మొహర్రం ర్యాలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శుక్రవారం మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు పీరీలతో ఊరేగింపు నిర్వహించారు. పూజలలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఉపాధి ఏపీఓ పల్లె మంజుల తిరుమల రావు, అంగన్వా డీ టీచర్ పల్లె అమర పాల్గొని పూజలు నిర్వహించారు. గ్రామంలో పీరీలు పట్టుకొని డప్పులు , వాయిద్యాలతో ఊరేగింపుగా గడప,గడపకు భక్తులు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎండి రహీమ్, ధర్మల సంజీవ్ కుమార్, కండె కిష్టయ్య, లింగాల వినోద్, ఉడుత అనిల్, కండె గట్టయ్య, కెక్కర్ల రాములు , కొండ శంకర్, సాగర్ల శ్రీకాంత్, కెక్కర్ల నగేష్, కెక్కర్ల చిన్న సమ్మయ్య,ఎండి ఫజల్, కెక్కర్ల శివ,ధర్మల కుమార్,కెక్కర్ల కృష్ణ,ఉడుత మల్లేష్, సాగర్ల ప్రసాద్ పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దు

**సూర్య, సెంటినరీ కాలనీ**



నూతన ఉద్యోగులు చెడు అలవాటకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని ఆర్జీ-3 ఇంచార్జీ, ఏపీఏ జిఎం ఎన్.వి.కె.శ్రీనివాస్ సూచించారు. ఏపీఏ, అర్జీ-3 ఏరియాలలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయినా ఉద్యోగుల డిపెండెంట్ లకు 16 మందికి ఆర్జీ-3 ఇంచార్జీ, ఏపీఏ జిఎం ఎన్.వి.కె.శ్రీనివాస్ శుక్రవారం జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఇందులో ముగ్గురు మహిళలు,13 మంది పురుషులు ఉన్నారు.ఒక్కరికి శ్రీరాంపూర్ ఏరియా కు, ఇద్దరికి ఆర్జీ-3 ఏరియాకు,13 మందికి ఎఎల్ పి గనికి పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, క్రమశిక్షణ, రక్షణతో పనిచేసి ముందు ముందు మంచి పదోన్నతులు సాధించి, మీరు మీతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. టిబిజికెఎస్ ఆర్జీ-3 ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ శంకరయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు మత్సగిరి నరేందర్, ఎస్ఓటుజిఎం డి. బైద్య, డివైపియం రవీందర్ రెడ్డి , సీనియర్ పివో డి.నాగేశ్వర రావు పాల్గొన్నారు.

## జావోలీన్ త్రో పోటీల్లో కేరళ స్కూల్ విద్యార్థి ప్రతిభ

**సూర్య సుల్తానాబాద్**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా అథెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అండర్ 18 జావీలీన్ త్రో పోటీల్లో సుల్తానాబాద్ కేరళ మోడల్ స్కూల్ విద్యా ర్థి యన్.వినయ్ బాబు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపి కయ్యాడు. ఈ నెల 7న హన్మకొండ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీ ల్లో పెద్దపల్లి జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థి వినయ్ బాబు ను కేరళ మోడల్ స్కూ ల్ కరెస్పాండంట్ సిజ్జు. ఎస్. నాయర్, ఉపాద్యాయులు స్మిత. ఎస్. నా యర్, వ్యామామ ఉపాధ్యాయులు ఎ.అజయ్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

## ఘనంగా జరిగిన వాణి స్కూల్ మాక్ ఎలక్షన్స్

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహనను పెంపొందించేందుకు సెంటినరీ కాలనీ లోని వాణి సెకండరీ పాఠశాలలో మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. నమూనా ఎన్నికలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ పదవుల కొరకు వి.సాయి స్వస్తిక్, ఎన్. రాహుల్, ఎమ్. మాన్సీ, జీ. శ్రీ వైష్ణవి, ఎమ్. రాహుల్, ఆర్. అవిక్షిత్, జీ.శ్రీ నిత్య, వి. తేజస్విని పాల్గొన్నారు.వారిలో హెడ్ బాయ్ వి.సాయి స్వస్తిక్, హెడ్ గర్ల్ గా జి.శ్రీ వైష్ణవి (10వ తరగతి) డిప్యుటీ హెడ్ బాయ్ ఆర్.అవిక్షిత్, డిప్యూటీ హెడ్ గర్ల్ గా జి.శ్రీ నిత్య (1వ తరగతి) గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులను కరస్పాండెంట్ ప్రశాంత్ రెడ్డి , ప్రిన్సిపల్ ఎమ్.ఎ.ఖయ్యూం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.







# శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తుల ప్రత్యేక పూజలు

# కవి సమ్మేళనంలో పాల్గొనుటకు కవితల ఆహ్వానం

## - జిల్లా అదనపు పాలనాధికారి జీవి శ్యాం ప్రసాద్ లాల్



**సూర్య కరీంనగర్**

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆగష్టు16, 2022న సాయంత్రం కవి సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ జీవి శ్యాం ప్రసాద్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనుటకు కవుల నుండి దేశభక్తి పూరితమైన కవితలను ఆహ్వానిస్తున్నామని, కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు తమ కవితలు,పద్యాలు 20 పంక్తులు మించకుండా ఉండాలన్నారు. కవితాంశము 75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని దేశభక్తి పూరితమైన కవితాంశం ఉండాలని,తమ కవితలను 13 -8 -2022 సాయంత్రం 5.00 గంటల లోగా 9848255525 మొబైల్ నంబర్ కు వాట్సప్ ద్వారా పంపించాలని తర్వాత పంపిన కవితలు పరిగణించబడవు అన్నారు. కవులు తమ కవితలను పంపించేటప్పుడు వాట్సప్ లో టైప్ చేసి పంపాలి లేదా రాత స్పష్టంగా అర్థం అయ్యేలా ఉండాలి. కవితల ఎంపికలో గంద్ర లక్ష్మణ రావు గారి ఆధ్వర్యంలో వేసిన 5గురు సభ్యుల కమిటీదే తుది నిర్ణయమని అన్నారు. ఈ విషయంలో ఏలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావుండదు. ఎంపిక కాబడిన కవులకు వాట్సాప్ ద్వారా గాని ఫోన్ ద్వారా గాని సమాచారం తెలియజేయబడుతుంది. సమాచారం అందిన వారు మాత్రమే కవి తమ కవితలను చదివే అవకాశం ఉంటుందని జీవి శ్యామ్ ప్రసాద్ లాల్ పేర్కొన్నారు.







# శ్రీ ఆది వరహ స్వామి జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని మంత్రికి ఆహ్వాన పత్రిక



**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరహ స్వామి జయంతి ఉత్సవాలు ఈ నెల 8,9,10 తేదీల్లో జరగనున్న సందర్భంగా హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ కు కరీంనగర్ లోని వారి నివాసంలో శ్రీ ఆదివరహ స్వామి ఆలయ చైర్మన్ తనయుడు టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇనగంటి రామారావు శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందచేశారు. శ్రీ ఆదివరాహ స్వామి వారి జయంతి ఉత్సవాల కార్యక్రమానికి హాజరవుతనని మంత్రి గంగుల కమలాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతరెడ్డి, ఆలయ అర్చకులు కలకుంట్ల వరప్రసాద చార్యులు, తదితరులు

# తల్లిదండ్రులను కోల్పోయి చిన్నారులు

## - కొడుకు కోడలును పోగొట్టుకుని వృద్దులు - కోటిలింగాలలో చోటుచేసుకున్న విషాద ఘటన

**సూర్య వెల్గటూర్**

రెండేళ్ల వ్యవదిలో తల్లిదండ్రులు మృతిచెందడంతో ఇద్దరు చిన్నారులు ,కొడుకు కోడలు సేవలకు నోచుకోక వృద్ద దంపతుల



విషాద సంఘటన ఓ కుటుంబాన్ని దుక్కసాగరంలో ముంచేసింది .వివరాలలోకి వెళితే జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల కు చెందిన దాసరి లింగయ్య కుమారుడు దాసరి సత్తయ్య( 35 )కు వివాహం కాగా ఒక కుమారుడు ,కుమార్తె ఉన్నారు ,ఇతనిభార్య రెండుసంవత్సరాల క్రితం కోటిలింగాల వెళ్లే రహదారి ప్రక్కన నర్సరీ లో పనిచేస్తూ మొక్కల వివరాలు రాసుకునేందుకు చెట్టుక్రింద కూర్చున్న సమయంలో రహదారిపై వెళుతున్న కారు



ఢీకొన్న సంఘటనలో అక్కడికక్కడే మృతిచెందింది . కొంతకాలం బాధతోనున్న భర్త జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లగా ఆరోగ్యం బాగులేక 15 రోజుల క్రితం ఇంటికి తిరిగి వచ్చాడు వైద్యం చేయించుకున్నా నయం కాకపోగా గురువారం రాత్రి మృతిచెందాడు .దీనితో వారి పిల్లలు అనాధాలుగా మారారు .తల్లి మృతితో పుట్టెడు దుఃఖంలోనున్న పిల్లలు తండ్రి ,తాత ,నానమ్మ వద్ద ఉన్నారన్న ధైర్యంతో జీవిస్తుండగా నేడు తండ్రీకూడా మరణించడంతో దిక్కుతోచని స్థితిథిలో పడ్డారు .విదేశానికి వెళ్లి డబ్బు సంపాదిస్తాడను కొన్న కుమారుడు అనారోగ్యం తో తిరిగివచ్చి మరణించడం తో ఆయన వృద్ధ తల్లిదండ్రులు తామెలా బ్రతికేదంటూ ఆవేదనతో కన్నీరుమున్నీ రౌతున్నారు .కొడుకు కోడలు మృతితో పిల్లలభారం వారిపై బడడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ విషాద సంఘటన పట్ల కోటిలింగాల లో విషాద ఛాయలు అలుముకున్నాయి .









# వీరుల త్యాగానికి ప్రతిరూపం మొహర్రం పండుగ

**- కులమతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు**

**సూర్య, వీణవంక: (16,17,18)**



మొహర్రం పండుగను అత్యంత పవిత్రంగా ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో వీణవంక మండల ప్రజలు జరుపుకుంటారని, వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలోనే కాక వివిధ గ్రామాలలో ప్రతి ఏటా ఘనంగా జరుగుతుందని మొహర్రం కమిటీ మెంబర్స్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహర్రం పండుగను తెలుగు ప్రాంతాల్లో పీర్ల పండుగ అంటారు. షియా తెగ వాళ్ళు ఈ పండుగను పాటిస్తారు. దైవప్రవక్త ముహమ్మద్ గారి మనమళ్ళ హసన్, హుస్సేన్ ల వీరోచిత ప్రాణత్యాగాన్ని జ్ఞాపకం చేసుకుంటూ పీరుల్ని ఊరేగిస్తారు. రక్తం కారేలా ఒళ్ళు కోసుకుంటారు. కొరడాలతో కొట్టుకుంటారు. నిప్పుల గుండం తొక్కుతారు. పీరుల్ని పీర్లచావడిలో ఉంచుతారు. ఇందులో హిందువులు కూడా ఎక్కువగా పాల్గొంటారు. ఇస్లాంలో ఇలాంటి హేతువులేని విషయాలను మూలం చేసుకునే పండుగలకు స్థానం ఇవ్వరు కాబట్టి ఈ పీర్ల పండుగకు వ్యతిరేకంగా ఫత్వాలు ఉన్నాయి. అందుకే ఈ విషయం నిషిద్ధం అని తెలిసే కొద్దీ ఈ పండుగను ఆచరించే ముస్లిముల సంఖ్య తగ్గుతోంది. " ఊదు వేయందే పీరు లేవదు " ఊదు అంటే సాంబ్రాణి పొగ, పీరమ్మ, పీరుసాయిబు అనే పేర్లు తెలుగునాట ప్రసిద్ధి.

**- పీర్ల పండుగ చరిత్ర....**

మొహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లామ్ నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఇది అరబ్బీ క్యాలెండర్ యొక్క మొదటి నెల. ప్రాచీన కాలంలో అరబ్బులు (అరేబియాలోని యూదులు, క్రైస్తవులతో సహా) ఈ క్యాలెండర్ ను వాడేవారు. ప్రాచీనకాలంలో ఆషూరా దినం, అనగా మొహర్రం యొక్క పదవ తేదీని, అనేక సాంప్రదాయక గుర్తుల కనుగుణంగా పర్వముగాను పండుగగానూ జరుపుకునేవారు. 14 శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం, మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటం 'మొహరం'. ఈ పేరు వినగానే పీర్లు, నిప్పుల గుండాలు, గుండెలు బాదుకుంటూ ' మాతం ' చదవటాలు గుర్తుకొస్తాయి. మొహర్రం జరిగే పది రోజులు విషాద దినాలే కాని, ఎంత మాత్రం పర్వదినాలు కావు. సా.శ. 632లో మహమ్మద్ ప్రవక్త (స) పరమపదించారు. ప్రజలు ప్రజాస్వామ్య రీతిలో తమ ప్రతినిధుల్ని ఖలీఫాలను ఎన్నుకోవాలి. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్, హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ అలీ ఈ విధంగా ఎన్నికైన ఖలీఫాలే. ఇమామ్ హసన్, ఇమామ్ హుసైన్ - ఇరువురు దైవ ప్రవక్త మహమ్మద్ (స) మనవలు. హజ్రత్ అలీ తనయులు. హజ్రత్ అలీ తరువాత ప్రజలు ఇమామ్ హసన్‌ను ప్రతినిధిగా ఎన్నుకొన్నారు. అప్పుడు సిరియా ప్రాంత గవర్నర్ మావియా. అతనిలో అధికార దాహం పెరిగింది. కత్తితో రాజ్యాన్ని హస్తగతం చేసుకోవాలని కుట్ర పన్నాడు. యుద్ధం ప్రకటించి ఇమామ్ హసన్‌ను గద్దెదించాలనుకొన్నాడు. యుద్ధంలో పాల్గొంటే అమాయక సోదర ప్రజలు ప్రాణాలు కోల్పోతారనే బాధాతప్త హృదయంతో రణ నివారణ కోసం ఇమామ్ హసన్ ప్రజలు తనకు కట్టబెట్టిన పదవిని త్యజించారు. మావియా కుట్ర ఫలించింది. అయితే కొద్ది వ్యవధిలోనే హసన్ విషప్రయోగానికి గురై హతులయ్యారు. నిరంకుశంగా మావియా తన కుమారుడు యజీద్‌ను రాజ్యాధికారిగా అనంతరం నియమించాడు. ఇస్లామీయ ధర్మశాస్త్రాన్ననుసరించి సంప్రతింపులే సమస్యల విమోచనకు మార్గాలు. చర్చల కోసం ఇమామ్ హుసైన్ రాజధాని కుఫాకు బయల్దేరారు. యజీద్‌కు విషయం తెలిసింది. పాషాణ హృదయుడైన అతడు ఇమామ్ హుసైన్‌ను మార్గం మధ్యలో అడ్డుకొని లొంగదీసుకోవడానికి సైన్యాన్ని పంపాడు. ఇమామ్ పరివారాన్ని కర్బలా అనే చోట అడ్డగించి యజీద్‌ను రాజుగా అంగీకరించమని సైన్యాధిపతి హెచ్చరించాడు లేదా యుద్ధానికి సిద్ధపడమన్నాడు. మిత్రులు, కుటుంబ సభ్యులు, స్త్రీలు, పిల్లలు కలసి మొత్తం 72 మంది ఇమామ్ హుసైన్ వెంట ఉన్నారు. పది రోజులు యుద్ధం జరిగింది. ఇమామ్ హుసైన్ పరివారం స్వల్పమైనా వీరోచితంగా పోరాడి అశువులు బాసింది. పదోరోజు హుసైన్ ఒక్కరే మిగిలారు. శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ కోసం శత్రువునడిగి కొన్ని నిమిషాలు అనుమతి పొందారు. ప్రార్థనలో నిమగ్నమై ఉండగా శత్రువులు భీరువులై ఇమామ్ హుసైన్‌ను వెన్నుపోటు పొడిచి సంహరించారు. మొహర్రం పది రోజులు విషాద దినాలు. తెలుగు ప్రాంతాల్లో, మరీ ముఖ్యంగా నిజాం పాలిత ప్రాంతాల్లో మొహర్రం పండుగను ముస్లిములే కాక అన్ని వర్గాల ప్రజలూ జరుపుకోవడం వందలాది ఏళ్ళుగా సాగుతోంది. యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య 1830 జూన్ 29న నిజాం పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైన మొహర్రం పండుగను తాను రచించిన కాశీయాత్ర చరిత్రలో అభివర్ణించారు. ఆయన హైదరాబాద్ ప్రాంతంలో జరిగిన మొహర్రం పండుగ వైభవాన్ని ఇలా వర్ణించారు. షహరు(హైదరాబాదు)కు కంచికి గరుడసేవ ముఖ్యమైనట్టుగా ఆ మొహర్రం పండుగ ప్రబలమైన యుత్సవము. ఆ యుత్సవ కాలములో పరమాత్ముని చైతన్యము ఆ షహరులో నెక్కువగా ప్రకాశించుటచేత అనేక వేలమంది యితర మతస్థులుగా నుండేవారు కూడా షహరుకువచ్చి ఆ తొమ్మిదో దినము మొదలు ఆఖరువరకు నుంచున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు రజాక్, ఉపాధ్యక్షులు అమర్, గౌరవ అధ్యక్షులు మహబూబ్ అలీ, కమిటీ సభ్యులు హజుమియా, బందే రోషన్ అలీ, సర్వర్, కాజా మియా, అన్వర్ పాషా, షాయద్ పాషా, ఇమ్రాన్, ఆరిఫ్, చాంద్ పాషా, యాకూబ్ పాషా, రఫీ, అక్రమ్, వసీం, బబ్లు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చకు భయపడి అక్రమ అరెస్టులు

**సూర్య, జమ్మికుంట**



చర్చకు భయపడి బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపించారు పోలీస్ స్టేషన్ నుండి విడుదలైన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంపత్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఈటల రాజేందర్ చర్చకు రావాలని సవాలు విసరగా ఈ సవాలును స్వీకరించిన బిజెపి నాయకులు పూర్తి ఆధారాలతో హుజురాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తాకు బయలుదేరుతున్న సమయంలో అక్రమంగా పోలీసులతో అరెస్టు చేయించడం అప్రజాస్వామికమని ఆరోపించారు. చర్చలో మేం పాల్గొని హుజురాబాద్ నియోజవర్గంలో ఈటల రాజేందర్ చేసిన అభివృద్ధికి సంబంధించిన పూర్తి వివరాలను సమాజానికి తెలిపితే ఇక కౌశిక్ రెడ్డికి రాజకీయ సమాధి అని భావించి ఓటమి భయంతోనే పోలీసులతో అరెస్టు చేయించాడని ఆరోపించారు. శాంతియుత వాతావరణంలో ఉన్న హుజురాబాద్ లో అల్లకల్లోలాలు సృష్టించడం కోసం కొంతమంది గుండాలతో కౌశిక్ రెడ్డి హుజురాబాద్ చౌరస్తాకు వస్తే పోలీసులు అతనికి రక్షణ కల్పించి అంబేద్కర్ చౌరస్తాకు రావడానికి సహకరించారని ఆరోపించారు. చర్చల కొరకు అంబేద్కర్ చౌరస్తాకు వచ్చిన బిజెపి కార్యకర్తల పై పోలీసులు లాటి చార్జి చేయడాన్ని సంపత్ రావు ఖండించారు.చర్చల కోసం అక్కడికి వచ్చిన బీజేపీ మహిళా కార్యకర్తలపై టిఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరును తప్పుపట్టారు. మమ్మల్ని చర్చలకు రమ్మని పిలిచిన కౌశిక్ రెడ్డి చర్చలకు రాకుండా పోలీసుతో అడ్డుకోవడం అంటే నైతికంగా అతను ఓటమిని అంగీకరించినట్టేనని తెలిపారు.ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి కళ్ళు తెరిచి హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధిని చూడాలని, హితువు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, ,సంపెల్లి సంపత్ రావు, ఆకుల రాజేందర్,కొమ్మ అశోక్, నరసింహారెడ్డి,గాజె మహేష్,రావుల సంపత్, ఇటుకల స్వరూప,పల్లపు రవి, దొంతుల రాజకుమార్, ఎండి జానీ,ఎగ్గటి హరీష్, రాపర్తి అఖిల్, రాచపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ సభలో మహిళ బిజెపి కార్యకర్తల కలకలం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



అభివృద్ధిపై ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం ఏర్పాటు చేసిన చర్చ కోసం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బిజెపి మహిళా కార్యకర్తలు రావడంతో ఒక్కసారిగా కలకలం నెలకొంది. భారీ ర్యాలీతో సభకు వచ్చిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి సభ పైకి రాగానే అంతసేపు టిఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఏర్పడకుండా ఉన్న బిజెపి మహిళా కార్యకర్తలు సిగ లత, పంజాల లక్ష్మి లు మేము కౌశిక్ రెడ్డి తో చర్చిస్తామని అనడంతో ఒక్కసారిగా చేరుకున్న టిఆర్ఎస్ నాయకులు వెంటనే వారిని దిగి వెళ్లాలని అనడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు వెంటనే వారిద్దరిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి తో తాము చర్చించడానికి వచ్చామని, తమతో మాట్లాడాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న సభ బిజెపి మహిళా కార్యకర్తలు రావడంతో ఒక్కసారిగా టిఆర్ఎస్ నాయకులు అప్రమత్తమయ్యా రు. పోలీసులు సైతం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు

## ప్రధాన రహదారిపై గుంత పూడ్చేనాథుడు కరువు

**సూర్య, వీణవంక**

జమ్మికుంట - కరీంనగర్ ప్రధాన రహదారిపై గత వారం రోజుల నుండి కురిసిన వర్షాలకు రెడ్డిపల్లి - వీణవంక గ్రామాల మధ్య హెచ్.పి గ్యాస్ గోదాం వద్ద ఏర్పడిన గుంతను ఇప్పటివరకు ఏ అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ పనులు పూర్తి చేయలేదు. దానిలో కనీసం ఒక తట్టడు మొరం పోయకపోవడం శోచనీయం. కరీంనగర్ - జమ్మికుంటకు అనేక వాహనాలు వాహనదారులు 24 గంటలు వెళ్తూ ఉంటాయి. రాత్రి వేళలో చాలా ఇబ్బందిగా ఉండి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ గుంతను పూడ్చి పనులు పూర్తి చేయాలని వారు కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఈ గుంత ను పూడ్చి వేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## బిజెపిని తట్టుకోనే ధైర్యం లేకనే అక్రమ అరెస్టులు

**- కౌశిక్ రెడ్డి సవాల్.... అట్టర్ ఫ్లాప్**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, హుజురాబాద్**

దమ్ము లేనోళ్ళు చేతగానోళ్లు హుజురాబాద్ లో సవాళ్లు ఎందుకు చేశారు..? చర్చలు జరిపే ధైర్యం లేకనే ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తోక ముడిచి అక్రమ అరెస్టులు చేయించాడని, ప్రగతి భవన్ డైరెక్షన్ హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డి సవాల్ అట్టర్ ఫ్లాప్ అయిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం తనతో పాటు జిల్లా వ్యాప్తంగా బిజెపి నాయకుల అక్రమ అరెస్టులను ఖండించారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో చేసిన ప్రగతి భవన్ డైరెక్షన్, నేడు కోవర్ట్ కౌశిక్ రెడ్డితో చేయించాలనుకున్న చిల్లర రాజకీయ నాటకాలు హుజురాబాద్‌లో బెడిసి కొట్టాయన్నారు, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి సవాళ్లను స్వీకరించి హుజురాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తాకు తరలి వెళ్లిన బీజేపీ శ్రేణులను అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం పిరికిపంద చర్య అన్నారు. బిజెపిని తట్టుకునే శక్తి టిఆర్ఎస్ ప్రభుత్వానికి లేకనే ముందస్తు అరెస్టులు చేయిస్తుందని, పోలీసులు పూర్తిగా కేసిఆర్ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తూ బిజెపి శ్రేణులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ ఆధిపత్య పోరు, కుమ్ములాటలను హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు అసహ్యించుకుంటున్నారని, ప్రగతి భవన్ డైరెక్షన్ లో రాజకీయాల కోసం వారు దిగజారి నియోజకవర్గంలో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కోవర్ట్ రాజకీయాలతో అడ్డదారిలో ఎమ్మెల్సీ పొందిన కౌశిక్ రెడ్డికి ఈటల రాజేందర్, బండి సంజయ్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. బండి సంజయ్ అడ్డదారిలో కౌశిక్ రెడ్డిలా పదవులు సంపాదించలేదని, ప్రజల ఆశీస్సులతో కౌన్సిలర్ స్థాయి నుండి ఎంపీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎదిగారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమానికి ద్రోహం చేసి, కోవర్టు రాజకీయాలతో ఎదిగి ఎమ్మెల్సీ పదవి పొందిన కౌశిక్ రెడ్డిని నియోజకవర్గంలో ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, అలాంటి వ్యక్తి హుజురాబాద్ లో రాజకీయం చేయడం మానుకుంటే మంచిదని, కాదని రాజకీయాలు చేస్తే మాత్రం నియోజకవర్గ ప్రజల చేతిలో చావు దెబ్బలు తింటారని ఆయన హెచ్చరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలో రాజకీయాలు చేయడం మానుకోకపోతే బిజెపి నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదన్నారు.

## హైనా దాడిలో దూడ మృతి

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సుందర గిరి గ్రామంలో పాడి రైతు బోల్లి మల్లేశం రెండు సంవత్సరాల దూడా హైనా దాడిలో మృతి చెందిన విష యంపై డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీస ర్ తాళ్ల శేఖర్ , చిగురుమామిడి మండలం పశు వైద్యాధికారి రొల్ల శ్రీధర్ రెడ్డి పరిశీలించి పంచనామా నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చనిపోయిన దూడ కై రైతుకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పిస్తా మని, రైతులు కూడా అటవీ జంతువుల నుండి పాడి ఆవు, దూడలను కాపాడుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ ఉప సర్పంచి జంగా శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్,గందే రమేష్, బోల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు

**సూర్య జమ్మికుంట**




మహారాష్ట్ర లోని నాందేడ్ ప్రాంతానికి చెందిన మంగేష్ బాబురావు మోహిత్ రమేష్ బందు మోహిత్ అను ఇద్దరూ గత కొంతకాలంగా జమ్మికుంట పరిసర గ్రామాల్లో కూలి పనులు చేస్తూ వారి విలాసాలకు డబ్బులు సరిపోనందున దొంగతనాలు చేయాలని నిశ్చయించుకొన్నారు ఒక పల్సర్ మోటార్ సైకిల్ పై మొదటగా రెక్కీ నిర్వహించి జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాలను తాళాలు వేసి ఉన్న ఇండ్లను తాము దొంగతనం చేయుటకు ఎంచుకున్నారు. ఆ క్రమంలో మొదట వారు ధర్మారం గ్రామ శివారులోని దుబ్బ మల్లన్న గుడిలో రెండుసార్లు హుండీ పగలగొట్టి దొంగతనం చేసినారు ఆ తర్వాత %దీూచీూ% ఆఫీస్ సమీపంలో ఒక కిరాణా షాప్ లో, తర్వాత సివిల్ హాస్పిటల్ సమీపంలో తాళం వేసి ఉన్న ఒక ఇంట్లో చొరబడి బీరువా పగలగొట్టి దొంగతనానికి పాల్పడినారు. తిరిగి వీరు అన్నపూర్ణ మెస్ లో కూడా పైరేకులు పగలగొట్టి లోపలికి చొరబడి దొంగతనానికి పాల్పడినారు. అదేవిధంగా శుక్రవారం దొంగతనం చేయుటకు శాయంపేట గ్రామ పరిసరాల్లో రెక్కీ నిర్వహించి వస్తూ కొత్తపల్లి వద్ద వాహనాల తనిఖీ చేయుచున్న పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా చాకచక్యంగా వారిని పట్టుకోని విచారణ జరపగా వారు చేసిన పై దొంగతనాలను అంగీకరించారు. వారి వద్ద నుండి 11,700 నగదు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా వారు దొంగతనానికి ఉపయోగించే పల్సర్ బైక్ ఇనుప రాడ్లు కూడా వారి వద్ద నుండి సీజ్ చేసి వారిని రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా దొంగలను అరెస్టు చేసిన %ూ×% యూనిస్ అహ్మద్ అలీ తో పాటు సిబ్బంది రాజేశ్వరరావు హెడ్ కానిస్టేబుల్, అమీర్ పాషా, %వీణ% రహీం, %దీ%.అనిల్ లను సి ఐ %ఖ%.రామచందర్ రావు అభినందించారు.





# అభివృద్ధిలో పోటీ పడదాం

**- దమ్ముంటే ఈటల కేంద్రం నుంచి నిధులు తేవాలి**
**- ప్రజలను మోసం చేస్తే గుణపాఠం తప్పదు**
**- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**

ఇప్పుడు ఎన్నికలు లేవు రాజకీయాలు అవసరం లేదు ఇద్దరం ప్రజాప్రతినిధులం అభివృద్ధిలో పోటీ పడదామం ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కు దమ్ముంటే కేంద్రం నుండి నిధులు తేవాలని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మరోసారి ఈటలకు సవాల్ విసిరారు. శుక్రవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద అభివృద్ధి పై ఈటల రాజేందర్ తో బహిరంగ చర్చకు ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ అనామకుడిగా ఉన్న ఈటల రాజేందర్ ను సీఎం కేసీఆర్ అమాత్యుడిగా మార్చిన విషయం అందరికీ తెలిసిందేనని, టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ తర్వాత నెంబర్ 2 స్థానంలో ఈటల రాజేందర్ ఉన్నాడని అలాంటి మనిషి తండ్రి లాంటి కేసిఆర్ కు వెన్నుపోటు పొడవడం దారుణం అని అన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ అభివృద్ధిలో నిర్లక్ష్యం చేశాడని, అందువల్లనే హుజురాబాద్ వెనుకబడిపోయిందని అన్నారు. ఈటల రాజేందర్ నేర్పిన పద్ధతే నేను రాజేందర్ తో ఛాలెంజ్ చేశానని అన్నారు. తన చాలెంజ్ కు జవాబు చెప్పలేక స్థాయి తక్కువ వారితో మాట్లాడనని ఈటల రాజేందర్ మొఖం చాటేసాడని అన్నారు.

**ఈటల రాజేందర్ అపరిచితుడు.....**

ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మనసులో ఒకటి ఉంటుందని బయటకు ఒకటి చెప్తాడని అందుకే అతడిని నియోజకవర్గ ప్రజలు అపరిచితుడుగా పిలుస్తారని, కౌశిక్ రెడ్డి ఉన్నది ఉన్నట్లుగా ముక్కుసూటిగా మాట్లాడతాడని అన్నారు. గురువారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్యకర్తల మధ్య గొడవలు సృష్టించి చర్చ వేదికను శాంతి భద్రతల సమస్యగా చూపడానికి ఈటల రాజేందర్ ప్రయత్నించాడని అన్నారు. ఒకవేళ టిఆర్ఎస్ కార్యకర్తలు తొందరపడితే నేను ఆవేశంగా మాట్లాడితే నన్ను రౌడీలాగా ప్రజల ముందు నిలబెట్టడానికి ఈటల రాజేందర్ ప్రయత్నించాడని, కానీ సంస్కారం ఉండడం వల్ల ఈటల చేసిన పనులను తాను చేయడం లేదని కౌశిక్ రెడ్డి అన్నారు.

**హుజురాబాద్ ను ఎందుకు అభివృద్ధి చేయలేదు...**

తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా 18 సంవత్సరాల అనుభవం ఉన్నదని, నేను పెద్ద లీడర్ అని భావిస్తున్న ఈటల రాజేందర్ హుజురాబాద్ ను అభివృద్ధి ఎందుకు చేయలేదని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. హుజురాబాద్ జిల్లాగా ఏర్పాటు చేయాలని జిల్లాల పునర్విభజన సందర్భంగా హుజురాబాద్ వివిధ పార్టీల నాయకులు దీక్షలు చేపడుతుంటే ఏర్పాటు చేసే శక్తి ఉన్న ఈటల రాజేందర్ దీక్షా శిబిరం వద్దకు వచ్చి నీతి లేని, జాతి లేని ఉద్యమాలు, దీక్షలు ఎందుకు చేస్తారని, అప్పుడు దీక్షలు చేస్తున్న వారిని అన్నమాట ప్రజలు మర్చిపోతారని కౌశిక్ రెడ్డి అన్నారు. సెంటిమెంట్ ప్రయోగించడం వల్ల ప్రజలు సైతం ఏడుస్తున్నారు గజ్వేల్ పోటీపై బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ టికెట్లు ఎవరు ముందేవరని అధిష్టానం చెప్పినట్లే ఉంటుంది తప్ప ముందు ఎవరు ప్రకటించడం సరికాదని స్పష్టం చేయడంతో ఈటల జోకర్ అని తేలిపోయిందని అన్నారు. ఈటల రాజేందర్ గుణం తెలిసిన బిజెపి నాయకులు దేశంలో ఏ రాజకీయ పార్టీ పెట్టినటువంటి చేరికల కమిటీకి కన్వీనర్ గా ఈటల రాజేందర్ ను పెట్టడం వల్ల ఆయన బ్రోకర్ గా మారాడని అన్నారు. ప్రజల సమక్షంలో అభివృద్ధి కో న ం చ ంచ పెడదామంటే ముఖం చాటేసిన వ్యక్తి ఈటల రాజేందర్ అని అన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాలను అభివృద్ధి చేసే వ్యక్తి అని, ఇప్పటికైనా అభివృద్ధి ప్రదాత కేసిఆర్ మాత్రమేనని అన్నారు. చర్చకు రాకపోవడం వల్ల అభివృద్ధి చేయలేదని ఈటల రాజేందర్ అంగీకరించినట్లు భావిస్తున్నానని కౌశిక్ రెడ్డి అన్నారు. అనంతరం నిధులు మంజూరు చేసిన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. చర్చకు వస్తే ఈటల రాజేందర్ కు పూలమాలవేసి ఆహ్వానించాలనుకున్నానని, కానీ ఆయన రాకపోవడం వల్ల ఆయన కుర్చీకి వేస్తున్నానని కౌశిక్ రెడ్డి అన్నారు.

**కార్యకర్తలతో కౌశిక్ రెడ్డి భారీ ర్యాలీ....**

అభివృద్ధిపై ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తో బహిరంగ చర్చను పురస్కరించుకొని హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సభాస్థలి వద్దకు టిఆర్ఎస్ కార్యాలయం నుండి వందలాది మంది టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి కౌశిక్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, హుజురాబాద్, జమ్మికుంట, పట్టణ కౌన్సిలర్లు, చైర్మన్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**సూర్య రుద్రంగి**

శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని రుద్రంగి మండలం మానాల గ్రామంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ అల్లూరి మానస, స్థానిక మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పెద్దఎత్తున పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ సౌభాగ్యాన్ని కాపాడాలని, కోరిన వరాలు ఇవ్వాలని వరలక్ష్మీ దేవిరూ పంలో ఉన్న అమ్మవారిని పూజించడం జరిగిందన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో మహిళలు తమ ఇంటిలో వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హరిహరునికి ఆదరణ కరువు

**సూర్య - మానకొండూర్ :**

హరిహరునికి ఆదరణ కరువైంది, సాక్షాత్తు శివాలయంలో ప్రహరీ గోడ కూలి ఆరు రోజులు గడిచిన పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు.మండల కేంద్రంలోని శివాలయం లోని పురాతన గడి గోడ కూలి పోయింది. శివాలయం కి పక్కన ఉన్న గడి యొక్క ప్రహరీ గోడ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా నాని కూలిపోయింది. గోడ కూలిన సమయంలో ఆలయంలో భక్తులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గోడకూలి ఆరు రోజులు గడుస్తున్నప్పటికీ ప్రహరీ గోడ శిథిలాలను ఇప్పటి వరకు తొలగించకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి కూడా ప్రమాదంగానే గోడ ఉందని ఇప్పటికైనా శిథిలాలను వెంటనే తొలగించాలని, ప్రమాదకరంగా ఉన్న కోట గోడను తొలగించి తగు మరమ్మత్తు పనులకు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. శ్రావణమాసం కావడంతో భక్తులకు కనీస అవసరాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని భక్తులు వాపోయారు. ఇప్పటికైనా ఆలయ అభివృద్ధి కమిటీ చొరవ తీసుకొని భక్తులకు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

## సింగరేణి లో సివిల్ అధికారుల బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పని చేస్తున్న పలువురు సివిల్ అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు. ఏజీఎంలు కొత్తగూడెం రీజియన్ (క్నుసిసి) లో పనిచేస్తున్న కె.సత్యనారాయణ ప్రసాద్ ను ఎస్టీపిపి కి, ఆర్జీ-3 డివిజన్ లో పని చేస్తున్న సిహెచ్.రామకృష్ణ ను కొత్తగూడెం రీజియన్ (క్నుసిసి) కి, డివై ఎస్ఈ బెల్లంపల్లి లో పని చేస్తున్న బానోత్ రాము ను శ్రీరాంపూర్ కు, ఈఈ లు ఎస్టీపిపి లో పని చేస్తున్న సిహెచ్.శ్యామల ను బెల్లంపల్లి కి, శ్రీరాంపూర్ లో పనిచేస్తున్న కొయ్యడ మనోజ్ కుమార్ ను ఎస్టీపిపి కి బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

## బీజేపీ నాయకుల అరెస్ట్

**సూర్య - మానకొండూర్ :**

ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కు విసిరిన సవాలుకు మద్దతుగా వెళ్తున్న మానకొండూరు మండల బీజేపీ నాయకులను శుక్రవారం తెల్లవారు జామున మానకొండూరు పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ హుజురాబాద్ బహిరంగ చర్చకు బయలుదేరుతున్న బీజేపీ కార్యకర్తలను మానకొండూర్ పోలీసులు అరెస్టు చేయడం ప్రభుత్వ నియంతృత్వ పోకడకు నిదర్శనమన్నారు. చర్చలకు రమ్మని సవాల్ విసిరిన కౌశిక్ రెడ్డి చర్చలకు బయలుదేరిన బీజేపీ నాయకులను అరెస్టు చేయించడం పిరికిపంద చర్య అన్నారు. బీజేపీ నాయకులు చర్చలకు వస్తే హుజురాబాద్ ప్రజల ముందు పరువు పోతుందని కౌశిక్ రెడ్డి భయపడ్డారని అన్నారు. ఈటెల రాజేంద్ర చేసిన అభివృద్ధి గ్రామాలలో తిరిగి తెలుసుకోవాలని హితువు పలికారు. ఈటెల రాజేందర్ తో పోటీపడి స్థాయి నీది కాదని నీ స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని విమర్శించారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మియాపురం లక్ష్మణ చారి,కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బొమ్మరవెని మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, ఓ.బి.సి మోర్చా మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్, కార్యవర్గ సభ్యులు నందగిరి బలరాం ఉన్నారు.

## భారీ వర్షానికి పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

**-పలు చోట్ల దెబ్బతిన్న కల్వర్టులు - వర్షంకు దెబ్బతిన్న పంట పొలాలు**

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండలంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతుండ టంతో మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా వహించాలని తహసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో శంకర్, ఎస్సై విజయ్ కుమార్ ప్రజలకు సూచించారు. వాహనదారులు ప్రయా ణించేటప్పుడు కల్వర్టుల వద్ద జాగ్రత్త వహించాలన్నారు. భారీ వరద నీటికి మండల కేంద్రంలోని దసరానాయక్ తండాకు వెళ్లే దారిలో కల్వర్టుతో పాటు గ్రామంలోని పలు అంతర్గత రోడ్డులు కోతకు గురయ్యాయి. నాగారం వెళ్లే దారిలోని మాటు ఒర్రె వరద తీవ్రతకు తెగడంతో పంట పొలాల్లోకి భారీగా వరద నీరు ఇసుక తిప్పలు పేరుకు పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చేస్తున్నారు గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి దాదాపు 50 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని రైతులు వాపో యారు. దెబ్బతిన్న కల్వర్టు, అంతర్గత రోడ్లను ఎంపీడీవో శంకర్ పరిశీలించి వాటికి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్, నాయకులు తర్రె మనోహర్, కార్యదర్శి ప్రశాంత్ తో పాటు తదితరులు ఉన్నారు.

## బారి వర్షాలకు నీట మునిగిన ఇండ్లు తెగిపోయిన రోడ్లు

**సూర్య, గంగాధర.**

గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలలోనీ ఇండ్లు మునిగి పోగా అనుబంధ గ్రామాల రోడ్లు తెగిపోయాయి భారీగా వరద చేరడంతో పొలాలు నీట మునిగిపోయాయి మండలంలోని కురిక్యాల గ్రామంలో ఎస్.సి.కాలనీలోని ఇండ్లు నీట మునిగి పోయాయి ప్రభుత్వ పాఠశాలలో వరద నీరు చేరి బురదమయం అయ్యింది.ఇస్లాంపూర్ గ్రామంలో పాఠశాల పై చెట్లు విరిగి పడ్డాయి.వెంకటాయపల్లి గ్రామంలో ఇండ్లలోకి వరద నీరు చేరింది. కాచిరెడ్డిపల్లి గ్రామంలో అనుబంధ గ్రామమైన పానుగంటిపల్లికి వెళ్ళే రోడ్డు గండ్లు పడి పూర్తిగా చెడిపోయింది దీంతో గ్రామానికి రాకపోకలు ఆగిపోయాయి.శుక్రవారం ఆయా గ్రామాల సర్పంచ్లు సహాయక చర్యలు చేపట్టారు.కురిక్యాల గ్రామ సర్పంచ్ మేచినేని నవీన్ రావు.గురువారం రాత్రి ఎస్.సి.కాలనీ ఇండ్లలోకి నీరు చేరి ఇంట్లోని వస్తువులు తడిసిపోగా ప్రజలను ఇండ్లలోంచి తరలించి గ్రామంలో ఉన్న ఫంక్షన్ హాలులో రాత్రంతా ఉంచి పడుకోవడానికి ఏర్పాట్లు చేశారు.పాఠశాలలో పేరుకుపోయిన బురదను తొలగించి గ్రామంలో రోగాలు రాకుండా వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు.ఇస్లాంపూర్ గ్రామంలో సర్పంచ్ వద్లూరి అనిత అధిమల్లు పాఠశాల పై పడిన చెట్లను తొలగించారు.వెంకటయాపల్లి సర్పంచ్ ఇండ్లలో చేరిన నీటిని తొలగించారు.కాచిరెడ్డిపల్లి జోగు లక్ష్మిరాజం(సాగర్).గ్రామంలో సహాయక చర్యలు చేపట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.పలు గ్రామాల్లో వరద నీటితో పొలాలు నీట మునిగిపోయాయి.

## ఎంపీడీవో ను సన్మానించిన కోఆప్షన్ సభ్యులు

**సూర్య, రాయికల్**

రాయికల్ మండల ఎంపీడీవో మరియు రాయికల్ మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ ఇటీవల జగిత్యాల జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా రాయికల్ మండల కో-అప్షన్ సభ్యులు.యం.ఏ. మోఖీధ్ శుక్రవారం శాలువాతో సన్మానించి, మెమొంటోను అందించారు.జిల్లా,మండల అధికారి గా ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కో ఆప్షన్ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, గ్రామా కార్యదర్శి అక్బర్,కారోబార్ రాజేందర్ పాల్గొన్నారు.

## ఉద్యోగం ఒక వరం...కాపాడుకునే బాధ్యత మనది

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగం ఒక వరం...కాపాడుకునే బాధ్యత మనదని ఏపీఏ జీఎం ఎన్.వి.కె.శ్రీనివాస్ అన్నారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఏఎల్ పి, 10 వ గనుల నందు వివిధ కేటగిరిలో విధులు నిర్వహిస్తున్న సుమారు 106 మంది ఉద్యోగులు గత కొన్ని రోజులుగా గైర్హాజరు అవుతున్నందుకు గాను శుక్రవారం సెంటినరీ కాలనీ లోని సిఎస్ సిఓఏ క్లబ్ నందు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు జిఎం ఎన్ .వి.కె. శ్రీనివాస్ కౌన్సిలింగ్ నిర్వహించారు, సుమారు 52 మంది ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు కౌన్సిలింగ్ కు హాజరైనారు. ఈ సందర్భంగా జిఎం ఎన్ .వి.కె. శ్రీనివాస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో తరచూ ఆబ్సెంట్ (గైర్హాజరు) అవుతూ ఉద్యోగాలను పోగొట్టుకోకూడదని, ఏమైనా అనారోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు ఇతర ఇబ్బందులు ఉన్నచో పై అధికారికి తెలియజేయాలని, రోజు డ్యూటీ కి రావాలని, మద్యానికి బానిసై చిన్న చిన్న కారణాలకు డ్యూటీ కి గైర్హాజరు కావద్దని, అందరూ చక్కగా డ్యూటీలు చేసుకొని, మీరు, మీ కుటుంబ సభ్యులతో పాటు, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం డి. బైద్య, టీబీజీకేఎస్ ఆర్జీ-3 ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ శంకరయ్య, డివై సీఎంవో డాక్టర్ విశ్వమేది,డీవైపియం కావూరి మారుతి, సీనియర్ పర్సనల్ అధికారి డి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.